జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 5 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పేదరికంపై యుద్ధం చేయాలి...
# చరిత్ర సృష్టించాలి



- సరైన సమయంలో సాయం... నిరంతర మార్గనిర్దేశనం
- ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి పీ4 అద్భుతమైన వేదిక
- బంగారు కుటుంబాలకు సంక్షేమంలో కోత ఉండదు
- పీ4 అమల్లో బాపట్ల జిల్లా టాప్
- పీ4 అమలుకు వివిధ స్థాయిల్లో రెండు కమిటీలు, రెండు ఛాప్టర్లు ఏర్పాటు
- పీ4 లోగోను ఖరారు చేసిన ముఖ్యమంత్రి
- సీఎం నేతృత్వంలో స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు

**అమరావతి**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న పీ4 విధానంపై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగింది. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గం స్థాయిలో పీ4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా - మిగతా 2లో



## సూపర్ సిక్స్‌తో ప్రతి ఇంట్లో సంతోషాలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు
- ఏడాదిలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి వైకాపా నాయకులకు కళ్లకు కనిపించడంలేదా.?
- గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు భ్రష్టుబట్టించారు
- 1.08 కోట్ల రూపాయలుతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రివర్యులు



## గ్రాడ్యుయేషన్ ముగింపు కాదు.. కలల సాకారానికి ఆరంభం

### గవర్నర్ అబ్దుల్ నజీర్

**కాకినాడ:**

విద్య అంటే డిగ్రీలు, బట్టీ చదువులు, 100కి 100 మార్కులు కాదని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. జేఎన్టీయూ కాకినాడ 11వ స్నాతకోత్సవానికి గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికాలోని బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రమణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వర్సిటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 40 మంది విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డు, గోల్డ్ మెడల్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. "గ్రాడ్యుయేషన్ జీవితంలో ఒక మంచి చాప్టర్. ఇది ముగింపు కాదు. మీ కలల సాకారం చేసుకోవడానికి ఆరంభం. యూనివర్సిటీలు టెక్నాలజీపై ఫోకస్ పెట్టాలి. అమరావతి కేంద్రంగా క్వాంటం వ్యాలీ రాబోతోంది. అమరావతి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి"అని గవర్నర్ పిలుపునిచ్చారు.

## పది తర్వాత చదువు ఆపొద్దు... ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి

- చదువు మానేసి ఎవరూ ఇంట్లో ఉండకూడదని మంత్రి లోకేశ్ ఆదేశం
- ప్రతి విద్యార్థి ఎక్కడ చేరారో ట్రాక్ చేయాలని అధికారులకు సూచన
- ఆగస్టు 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ప్రారంభం
- యూడైస్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం



## రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు

- రూ.10 లక్షల లోపు విలువైన భూమికి వారసత్వ పత్రం కేవలం రూ.100కే జారీ
- వారసత్వ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ ఆఫీసుకు వెళ్లకుండా సచివాలయాల్లోనే అందజేత
- ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాసు పుస్తకాల పంపిణీ



## భారత్‌లోని అందరి మత స్వేచ్ఛను గౌరవిస్తాం

- దలైలామా వారసుడి ఎంపిక: చైనాకు భారత్ కౌంటర్
- దలైలామా వారసుడి అంశంలో చైనాకు భారత్ గట్టి సమాధానం
- అవి మతపరమైన విషయాలు, తాము జోక్యం చేసుకోబోమని స్పష్టీకరణ
- కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలతో భారత్‌ను హెచ్చరించిన చైనా
- స్పందించిన భారత విదేశాంగ శాఖ
- వారసుడిని గుర్తించే అధికారం తమ ట్రస్టుకే ఉందని చెప్పిన దలైలామా





## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

- అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- హనుమంతుడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని వెల్లడి
- పాకిస్థాన్‌కు, ప్రపంచానికి మన బలమేంటో తెలిసిందన్న కేంద్ర మంత్రి
- అల్లూరి పుట్టిన గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి

## వైసీపీ తాటాకు చప్పుళ్లకు
# భయపడం

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదు
- తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వం
- వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదు
- గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం
- మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దాం





## రూటు మార్చిన డ్రాగన్..
## మూడో బిడ్డను కంటే రూ.12 లక్షలు!

- జనాభా సంక్షోభంతో చైనా ప్రభుత్వం తీవ్ర చర్యలు
- పిల్లల్ని కనే దంపతులకు లక్షల్లో నగదు ప్రోత్సాహకాలు
- కొన్ని నగరాల్లో మూడో బిడ్డకు రూ.12 లక్షల వరకు సాయం
- నగదుతో పాటు గృహ సబ్సిడీ, ఉచిత వైద్యం, ఇతర ప్రయోజనాలు
- దశాబ్దాలుగా జననాల రేటు భారీగా పడిపోవడమే కారణం
- భవిష్యత్తులో జనాభా మరింత క్షీణిస్తుందని ఐరాస అంచనా

## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

- ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ
- గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్
- వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య
- సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వర్రావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది. నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, - మిగతా 2లో

# మొహర్రం ను ప్రశాంతంగా జరుపుకోండి..





సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.సి. మల్లికార్జున.
శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు .
అందరూ సోదరభావంతో మెలగాలి.


**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని పగిడి రాయి, కడముకుంట్ల,హుస్సేనాపురం, బొమ్మనపల్లి గ్రామాల్లో పర్యటించి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్. రూలర్ సీఐ పులి శేఖర్. ఆదేశాల మేరకు. మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని మండల ప్రజలకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు, ఎస్సై మల్లికార్జున .తెలియజేశారు. అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి మరియు జలధి కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా మండల ప్రజలు సహకరించాలని మండల ప్రజలని వారు కోరారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు హెచ్చరించారు. మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ఐఓసీ డిపోలో ఎమర్జెన్సీ మాక్ డ్రిల్

**గుంతకల్లు జులై 4 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని నక్కల దొడ్డి గ్రామంలో ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) డిపోలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితిలో ఎలా స్పందించాలి వంటి అంశాలపై ఐఓసీఎల్ సీనియర్ డిపో మేనేజర్ హరీష్ కుమార్ రెడ్డి సమక్షంలోఎమర్జెన్సీ మాక్ డ్రిల్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.అశ్వత్,గుంతకల్లు తాసిల్దార్ రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ ఏవి మురళీకృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి అశ్వత్ మాట్లాడుతూ డిపోలోనీ సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన అవగాహన కలిగి ఉండాలని, అగ్నిమాపక పరికరాలను సరిగ్గా నిర్వహించాలి వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసి అవసరమైన చోట అందుబా టులో ఉంచాలి, డిపో ఎమర్జెన్సీ ఎగ్జిట్ లను గుర్తించాలి, వాటికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా బయటకు వచ్చే మార్గం సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, మండే పదార్థాలను జాగ్రత్తగా



వహించాలి, విద్యుత్ సర్క్యూటివ్లను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలి, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, అగ్నిమాపక సిబ్బంది వచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారికి తెలియజేయాలి, డిపోలోని అన్ని ప్రాంతాలను క్రమం తప్పకుండా పరిశీలించాలి, అగ్ని ప్రమాదాలకు సంబంధించిన సూచనలు, హెచ్చరికలను గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. అగ్నిమాపక నిబంధనలను కచ్చితంగా పాటించాలి.అగ్ని ప్రమాదాల



సమయంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు, సహాయక చర్యల్లో పాల్గొనడా నికి సిబ్బంది సిద్ధంగా ఉండాల ని పలు సూచనలను గుంతకల్లు తాసిల్దార్ రమాదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వీఆర్వో బీసీ చిట్టిబాబు, నక్కన దొడ్డి విఆర్వో ఎం. విశ్వనాథరావు,ఐఓసీఎల్ అధికారులు ఆపరేషన్ మేనేజర్ రాజేందర్, చరణ్ తేజ్,విష్ణు,సునీత్, లోకల్ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సెక్రటరీ ఖలీల్ భాషా, మాజీ సైనికులు దినేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వికాస పాలన దక్షకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

రాష్ట్ర మంత్రి నిమ్మల
కూటమి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు
మేలు చేసే మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
విధ్వంస పాలనకు వికాస పాలనకు ప్రజలే నిర్ణేతలు

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, పోడూరు జులై – 4 :** విజన్, వికాస పాలన దక్షకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాలకొల్లు పట్టణ 20 వార్డులో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి పర్యటించారు. ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. మంత్రి ప్రభుత్వ పథకాల అమలు తీరు పట్ల ప్రజలను అడిగి తెలుసుకోగా అందిన పథకాలు చేకూరి లబ్ధిని లబ్ధిదారులు మంత్రి రామానాయుడుకు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలన విధ్వంసంతో సాగిందన్నారు. పరిపాలన దక్షత గల ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే అన్ని వర్గాల ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా తల్లికి వందనం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి 13వేలు చొప్పున , ఉచిత గ్యాస్ సిలిండర్, పెంచిన పెన్షన్ సొమ్ము, గుంతలు లేని రోడ్లు వంటివి అమలు జ రిగాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో , వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ వెయ్యి రూపాయల పెంపు ఐదేళ్లు పట్టగా నేడు ఒకేసారి పెంచి అందజేశామన్నారు. వృద్ధులు, వితంతువులకు వెయ్యి రూపాయలు, దివ్యాంగులకు మూడు వేలు, పది వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. ముందుగా మంత్రి రామానాయుడుకు వార్డు ప్రజలు,మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర



రామ్మోహన్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు జీవి కార్యదర్శి వల్లభు శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ పొట్నూరి శ్రీనివాస్, కర్నేనా గౌరు నాయుడు, యూనిట్ ఇన్చార్జ్ మల్లుల వెంకట్, కిలారి రామారావు, వార్డ్ ఇంచార్జ్ కొర్ర గింజల రవిశంకర్,ప్రెసిడెంట్ ఇంటి ధర్మ, వాకా బాబురావు, ఇంటి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం తీరు హేయమైన చర్య

కటికె గౌతమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి

**(ప్రజా జ్యోతి రిపోర్టర్ )** జులై 04 కర్నూలు నగరంలోని వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయం లో విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కటికె గౌతమ్, రాష్ట్ర కార్యదర్శి సాయి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గౌతమ్ కటికే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి సానుభూతిపరులైన కార్పొరేట్ శక్తులను ఆర్థికంగా పెంచి పోషించటం కోసమే వైద్య విద్య లో పీపీపీ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానం కు శ్రీకారం చుట్టారు అని, ఈ పీపీపీ విధానం వల్లన పేద, మధ్య తరగతి విద్యార్థులు మెరిట్ ఉండి కూడా వైద్య విద్యకు దూరం అవుతున్నందున పీపీపీ విధానం అమలుకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జులై 7,సోమవారం రోజున విజయవాడ లో ఎన్టీఆర్ యూనివర్సిటీ ఉప కులపతికి మెమోరాండం ఇవ్వటం జరుగుతుంది అని ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం పరిపాలనలో రాష్ట్రము లో ఆటవిక పాలన కొనసాగుతుంది




అని, యువ వైద్యలు అన్ని విద్యార్హతలు కలిగి ఉండి, వారి హక్కు అయినటువంటి పేర్మినెంట్ రిజిస్ట్రేషన్ పి ర్ ను అడిగితే పోలీసులచేత అగౌరవంగా ప్రవర్తింపజేసి, వారిని హింశించటం అన్యాయమైన చర్య అని. ఇది ప్రజాస్వామ్యమా రాచరికమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనల నేపథ్యంలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం భాధితుల పట్ల నిలబడి వారికి అండగా పోరాటం చేస్తుంది అని తెలియజేశారు. విద్యార్థి విభాగం కర్నూల్ సిటీ ప్రెసిడెంట్ అన్సార్ మాట్లాడుతూ విద్యార్థుల పైన జరుగుతున్న అన్యాయాలను సహించబోమని, రానున్న రోజులలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకునేలా చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి విభాగం నాయకులు బి. శ్రీకాంత్ రెడ్డి,కోడుమూరు నియోజకవర్గం నాయకుడు శ్రీధర్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి..

ఎస్ఐ బాల నరసింహులు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోని గ్రామాల్లో మొహరం పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ బాల నరసింహులు సూచించారు. కులామతాలకు అతీతంగా జరుపుకునే పండుగల్లో ఇది మొదటి పండుగ అని తెలిపారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గ్రామస్తులను హెచ్చరించారు.

## 9న సమ్మె జయప్రదం చేయాలి. సీఐటీయూ.



**పోడూరు, జులై 4,ప్రజాజ్యోతిన్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్.)** ఈ నెల 9న సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు చింతకాయల బాబురావు అన్నారు. పోడూరు మండలం పోడూరు సంతమార్కెట్ వద్ద శుక్రవారం కేతా గోపాలన్ అధ్యక్షతన జరిగింది. ముందుగా కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే 4లేబర్ కోడ్ లను, వాటివల్ల కార్మికులకు, ఉద్యోగులకు వచ్చే ఇబ్బందులను గూర్చి ఆయన మాట్లాడారు. అందరు కలిసికట్టుగా తమ హక్కుల కై ఉద్యమాలతో పోరాటం చేయాలని, 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండలకార్యదర్శి కాకర వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు పిల్లి ప్రసాద్, మోడీ మోజేష్, బొంతు శ్రీను, బొంతు శంకరం,ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, వి ఆర్ ఏ లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న పరిపాలకుడు కలెక్టర్ వెంకట మురళి ఏడాది ప్రస్థానం



**బాపట్ల జూలై 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా కలెక్టర్‌గా జె. వెంకట మురళి బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, తహసీల్దార్ షేక్ సలీమా, ఇతర అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు, ఆకృతి చెట్టు కానుకలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కలెక్టర్ మురళి గత ఏడాది కాలంలో ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టి జిల్లాలో పాజిటివ్ మార్పులు తీసుకువచ్చారని తెలిపారు, దళిత సంఘాల జేఏసీ నాయకులు చార్వాక వారి బృందం కలెక్టర్ కి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు చార్వాక మాట్లాడుతూ ప్రజలు మన్ననలు అందుకుంటూ దిగ్విజయంగా సంవత్సర కాలం ప్రజల వద్దకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిన వ్యక్తిగా కలెక్టర్ వెంకట మురళి నిలుస్తారని ప్రశంసించారు.

## పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి కార్పొరేట్ స్థాయికి త్వరలో సిద్ధం

రాష్ట్ర మంత్రి నిమ్మల
ఆసుపత్రి నూతన భవన పనులను పరిశీలించిన మంత్రి
తెదేపా హయాంలో 50 నుంచి 100 పడకలకు ఉన్నతీకరణ
రూ.12.60 కోట్లు నిధులు మంజూరు
వైసిపి పాలనలో పనుల్లో జాప్యం, నాసిరకం
ఈసీఎల్ సంస్థ నుంచి సి.ఎస్.ఆర్ నిధులు మంజూరుకు ప్రతినిధులు రాక



ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు జులై –4: పాలకొల్లులో ఇమిడి సత్యనారాయణ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనం త్వరలో కార్పొరేటర్ స్థాయికి సిద్ధమవుతుందని, ఇకనుండి స్థానికంగానే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. మంత్రి రామానాయుడు శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ఈసీఎల్ సంస్థ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ఆసుపత్రిని, 100 పడకల స్థాయికి పెంచడంతోపాటు నూతన భవనానికి 12.60 కోట్లు నిధులు తీసుకువచ్చానన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రెండేళ్లలో పూర్తి కావలసిన పనులు ఐదేళ్ల పాటు జాప్యం చేసి జరిగిన పనులు నాశరకంగా ఉండడంతో ప్రారంభోత్సవం జరగకముందే బీటలు వారి వర్షం నీరు సైతం లీక్ అయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో తిరిగి పనులను సరిదిద్దుతూ త్వరలో ప్రారంభం జరుపుకునేలా పనులను వేగవంతం చేశామన్నారు. అందులో భాగంగా ఈసీఎల్ సంస్థను సిఎస్ ఆర్ నిధులు మంజూరు కోరగా పనులు పరిశీలన నిమిత్తం సంస్థ ప్రతినిధులు వచ్చారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ యర్రా మాధురి, నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రాష్ట్ర కార్యదర్శి పిచ్చెట్టి బాబు పట్టణ అధ్యక్షులు జీవీ మల్లంపల్లి పకీర్ బాబు బిరుదుకోట సామ శేఖర్ కర్నేన నాయుడు పొట్నూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి బిగ్ షాక్ ఆయన వర్గీయులు 30 కుటుంబాలు టీడీపీలో చేరిక



**బద్వేల్ జూలై 4 (ప్రజా జ్యోతి న్యూస్)** పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సమన్వయకర్త రితీష్ రెడ్డి అన్నారు. కాసినయన మండలం లోని సావిశెట్టిపల్లె గ్రామం లో సూపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయ లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలనేదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి వర్గీయులు వైసీపీ నుండి టిడిపిలోకి 30 కుటుంబాలను కండువా కప్పి ఆహ్వానించారు. దీంతో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డికి బిగ్ షాక్ తగిలిందని చెప్పుకోవచ్చు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచే వైసీపీ నుండి టిడిపిలోకి చేరామని వారన్నారు. వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రతి నాయకుడు కార్యకర్త ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ఎటువంటి అభివృద్ధి చెందలేదన్నారు. ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి గ్రామంలో టీడీపీ జెండాలు ఎగరవెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జీవితం యువతకు ఆదర్శం కావాలి

ఎస్పీ తుషార్ దూడి
జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి
వేడుకలు ఘనంగా నిర్వహణ

**బాపట్ల జూలై 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహనీయుడు అల్లూరి సీతారామరాజు జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్పీ మాట్లాడుతూ,బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు, మన్యం ప్రజల గౌరవానికి నిలువెత్తు ఉదాహరణ. 1897 జూలై 4న పాండ్రంగిలో జన్మించిన ఆయన యువకుడే ఓ విప్లవకారుడిగా ఎదిగి, బ్రిటిష్ పాలనకు కంటి మీద కునుకు లేకుండా చేశాడు అని తెలిపారు .బ్రిటిష్ చర్యలపై వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి, తన పోరాట పటిమతో మన్యం వీరుడు అగ్గి పిడుగు వంటి బిరుదులు పొందారని ఎస్పీ వివరించారు. నేటి యువత కూడా దేశం, సమాజం పట్ల బాధ్యతగల నాయకులుగా ఎదగాలని, అల్లూరి స్ఫూర్తిని తమ జీవితాలలో అనుసరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో



ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ సహా పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు

**గుంతకల్లు జులై 4 ('ప్రజా జ్యోతి):** స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా అనంతపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి. ఆదినారాయణ,తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళు లు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదా యాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని,నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు సాలర్ బాషా,మాజీ నగర అధ్యక్షులు క్రిష్ణ కుమార్,మాజీ కార్పొరేటర్ సీసాల శీన,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు రజాక్,మాజీ కో అప్షన్ మెంబెర్ మున్వర్,నగర టి యన్ టి యు సి అధ్యక్షులు పూల బాషా,తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎన్.బి.కె నారాయణ స్వామి, బోయ రాము,దలవాయి రామకృష్ణ,నాయకులు ఓబుల్ రెడ్డి,గోవింద్,సురేష్ తదితరులు



పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా నాగేందర్ జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుక కార్యక్రమం నిర్వహించిన
శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్

**నందిగామ, జులై 04– (ప్రజాజ్యోతి)** శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ నాగేందర్, జన్మదిన వేడుకలను స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ నందిగామ మండలం మాగల్లులో గల కేకే వృద్ధాశ్రమం లో ఘనంగా జరిపారు. ఆశ్రమంలో కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ సరైన ఆదరణలేని వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. సంతోషం వ్యక్తం చేసి నాగేందర్ కుటుంబానికి దీవెనలు అందజేసిన ఆశ్రమంలో వృద్ధులు రమేష్ పవారీ మాట్లాడుతూ తమ డైరెక్టర్ నాగేందర్ అందుబాటులో లేకపోయినా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుందామనుకున్నామని అయతే ఆడంబరాలకు ఇష్టపడని డైరెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు పండ్లు అందజేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ జాన్ బాబు ప్రైమరీ ఇంచార్జ్ సత్యవాణి ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ హారిక



పాల్గొన్నారు.

# జూలై 7న ఒంగోలులో జరిగే మాదిగ మేళా కార్యక్రమం జయప్రదం చేయండి

:రాష్ట్ర కో కన్వీనర్ భీమలింగ

**గుంతకల్లు జులై 4 (ప్రజా జ్యోతి):** జులై 7న ఒంగోలులో జరిగే మాదిగ మహా వేళ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై.భీమలింగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ మహా మేళా కార్యక్రమమునకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం వై. భీమలింగ మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషనల్లా వర్గీకరణకు చట్టభద్దత కల్పించాలని 30 సంవత్సరాలుగా పోరాటాలు చేయడం వలనే వర్గీకరణ సాధించుకున్నామని,వర్గీకరణ చేసినందుకు రెండు తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రులకు, ధన్యవాదములు తెలియజేస్తు న్నా%శీ%, జులై 7 నాటికీ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావించి 30 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా, జులై 7 న ఒంగోలు లో మాదిగ మహా మేళా సభ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఉసురుపాటి. బ్రహ్మయ్య మాదిగ హాజరై ప్రసంగిస్తు భవిష్యత్తు కార్యాచ రణ ప్రకటిస్తారు. కనుక మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం




చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ వై. ఎర్రిస్వామి,పట్టణ అధ్యక్షులు బి.సంపత్,రమేష్, కిరణ్, మురళి, మల్లి, హనుమే ష్, రామాంజినమ్మ, గోవింద్, నాగేంద్ర,రాజు,నల్లారెడ్డి, సురేష్, రాము, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఫ్లాగ్, విడో ఫండ్ చెక్కులు అందజేత



**బాపట్ల జూలై 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ బిల్లా రమేష్ మరణానికి సంబంధించి, ఆయన సతీమణి జెమినికి ఫ్లాగ్ ఫండ్ 25,000 రూపాయల విడో ఫండ్ 50,000 రూపాయల చెక్కులను జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ స్వయంగా శుక్రవారం అందజేశారు. బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన రమేష్ ఈ ఏడాది ఏప్రిల్ 7న మృతిచెందినట్లు ఎస్పీ తెలిపారు. పోలీసులు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారని, వారి కుటుంబాల పట్ల పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. జెమిని కుటుంబ పరిస్థితులపై ఆరా తీసిన ఎస్పీ, పిల్లల విద్య తదితర అంశాలపై పరామర్శించి, అవసరమైనంతవరకు పోలీస్ శాఖ మద్దతుగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు, బెనిఫిట్లు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ బి సెక్షన్ సూపరింటెండెంట్ కె. రాధిక, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అధికారులకు ఆదర్శం బనగానపల్లె గ్రంథాలయ అధికారి బషీర్




**(ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జూలై 04** తన వృత్తిని దైవంగా భావించి తాను పనిచేసిన ప్రతి గ్రంథాలయన్ని అభివృద్ధి చేసి గ్రంథాలయ అధికారులందరికి బనగానపల్లె గ్రంథాలయ అధికారి బషీర్ ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు బిసి రాజారెడ్డి తెలిపారు బనగానపల్లెలో గ్రంథాలయ అధికారి బషీర్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడాడు బషీర్ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ రాష్ట్రంలోని గ్రంథాలయాల యాలను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లాలోని గ్రంథాలయ అధికారులు బనగానపల్లె గ్రంధాలయ అధికారి బషీర్ ను ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకులు బీసీ రాజారెడ్డి కర్నూలు జిల్లా గ్రంథాలయ సెక్రటరీ ప్రకాష్, గ్రంథాలయ ఉద్యోగస్తుల సంఘం గోవిందరెడ్డి, కవిత బాయి, రాధబాయి, జిల్లాలోని వివిధ గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ జూలై 4 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని శుక్రవారం ఆర్డిఓ చంద్రమోహన్ దర్శించుకున్నారు, వారికి ఆలయ కమిటీ సభ్యులు వడ్లపూడి నాగభూషణం, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, అశోక్ కుమార్ రెడ్డి, దరిశి సుబ్బరాజా తో పాటు పలువురు కమిటీ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు, కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆర్డీవో చంద్రమోహన్ గారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పార్టీ విస్తృత సమావేశాల్లో మురళి రాజు




**కాకినాడ జులై 4 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ భీమవరం టౌన్ ఆనంద ఫంక్షన్ హాల్లో జరుగుచున్న పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్సీపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మురళిరాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు గారి అధ్యక్షతన జరుగుతున్న విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉభయగోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ బొత్స సత్యనారాయణ ,మాజీ మంత్రివర్యులు తణుకు ఇంచార్జ్ కానుమూరి నాగేశ్వరరావు గారు,మాజీ ఉపముఖ్యమంత్రి తాడేపల్లిగూడెం ఇంచార్జ్ కొట్టు సత్యనారాయణ గారు,లిప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీ కృష్ణం రాజు గారు పార్లమెంట్ ఇన్చార్జ్ గూడూరి ఉమాబాల గారు,పాలకొల్లు ఇంచార్జ్ గుడాల గోపి గారు, ఎమ్మెల్సీ కావూరు శీను గారు,ఎమ్మెల్సీ వంక రవీంద్ర గారు ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్స, జడ్పీటీసీలు,ఎంపీపీలు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల అలసత్వం

తల్లి పేరు ఆధార్ తో ఓపి ఆన్లైన్ నమోదు..కూతురికి వైద్యం

**కంచికచర్ల, జూలై 4 (ప్రజా జ్యోతి):** స్థానికనియోజకవర్గంలోని మండల కేంద్రమైన కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లి పేరు ఆధార్ నమోదు తో బిడ్డకు వైద్యం.. వైద్యుల అలసత్వానికి ఇధి ఒక నిదర్శనం...తల్లి బిడ్డ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆరోగ్య సమస్యతో వచ్చి తన పేరు ఆధార్ నెంబరు అమాయకంగా చెప్పగాఆలోచన లేకుండా ఓపి స్లిప్పులు రాస్తున్న రిసెప్షన్ నిస్ట్... ఓపి స్లిప్పులో పేరు ఆధారతో పాటు వయసు కూడానమోదుచేయబడుతుంది అమ్మాయి వయసుకు తల్లి వయసుకి వ్యత్యాసం కూడా తెలియకుండా ఓపిని ఆన్లైన్ చేశారు.ఆ అమ్మాయికి వైద్యం ప్రారంభించే సమయానికి ఒక జర్నలిస్టు ఆ సమయంలో అమ్మాయి ఆధారుతో నమోదు చేయలేదని అనుమానంతో ఆధార్ కార్డు అడగగా అమ్మాయికి కార్డు లేదని పెళ్లి కాలేదని మా రేషన్ కార్డు లోనే ఉందని సమాధానం చెబుతుంది.అమ్మాయికి మ్యారేజి అవ్వకపోయినా ఆధార్ కార్డు ఉంటుందని ఇలా నమోదు చేయటం కరెక్ట్ కాదని జర్నలిస్టు తెలుపగా నేను డాక్టర్ గారిని అడిగాను నా పేరు ఆధార్ తో ఓపి రాపియమని అన్నారని అమాయకంగా చెబుతోంది. వైద్యులు ఈ సంభాషణ జరిగిన తర్వాత అమ్మాయి ఆధార్ కార్డును తల్లిని గట్టిగా అడగగా ఫోన్లో ఉందని చెప్పింది.అఫోన్ లో ఉన్న ఆధార్ కార్డు ద్వారా తల్లి పేరుతో నమోదు చేసిన ఓపీ క్యాన్సిల్ చేసి అమ్మాయి పేరుతో నమోదు చేయడం జరిగింది.ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎప్పుడో ఒకసారి వెళ్లితేనే ఇలాంటి తప్పులు దొరుకుతున్నాయి,ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం వచ్చే రోగులలో ఆన్లైన్లో తప్పులు దొరికితే పరవాలేదు వైద్యంలో తప్పులు దొరిల్లితే పేద ప్రజలు నష్టపోయే అవకాశం ఉందని మండలంలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇప్పటికైనా స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు సూపర్వైజర్ పర్వేక్షించాలని, మరియు




హెడ్ నర్స్ కూడా వైద్యులు ఎలా వైద్యం కోసం వచ్చిన రోగులతో వైద్యం అందిస్తున్నారని,పర్వేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలువిన్నవించుకుంటున్నారు.

# శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలోమహా సుదర్శన జయంతి వేడుకలు

**గుంతకల్లు జూలై 4 (ప్రజా జ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో మహా సుదర్శన జయంతి పురస్కరించుకుని స్వామి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,సుదర్శన మూర్తి లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఆలయ అర్చకులు రాకేష్ స్వామి మాట్లాడుతూ ఆషాడ మాసంలోఈ పండుగను అన్ని వైష్ణవ దేవాలయంలో జరుపు కుంటారు సుదర్శన చక్రం మహావిష్ణు ఆయుధం కోటి సూర్యుల కాంతులతో సమాన మైనది.మహా విష్ణువు కుడి చేతితో సుదర్శన చక్రాన్ని పట్టుకుంటాడు రాక్షసులను సంహరించారు.సుదర్శన చక్రం తేజస్సుకి చిహ్నం శ్రీరంగం మొదలైన క్షేత్రాలలో సుదర్శన చక్రానికి ప్రత్యేకంగా ఆలయా లు ఉన్నాయి,తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాల్లో చివరదైనా స్వామి పురస్కర ణలో చక్ర స్నానం జరుగుతుం ది.ఇవి వచ్చే శ్రావణమాసంలో మహా వైభవంగా 8.8.25 శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని వైకుంఠ సుఖదామం వసతి రూములకు భూమి పూజ కార్యక్రమం జరుగును మంచి మనసున్న భక్తులు వ్యాపార వేత్తలు ప్రముఖులు వివిధ కుల సంఘాల దాతల వారి సహకారంతో ఒక్క రూముకు 6/ ఆరు లక్షల రూపాయలు విరాళాల రూపం లో ఇచ్చిన భక్తులకు ఫొటోస్ కుటుంబ సభ్యుల పేర్లు శిలా పలకం ఏర్పాటు చేయబడును దాతలకు స్వామి అమ్మవార్లకు ప్రత్యేకమైన పూజలు తోపాటు 1 సంవత్సరంలో9 రోజులు వసతి భోజన సౌకర్యం ఇవ్వబడును సాక్షాత్ శ్రీమన్నారాయణ స్వామి హృదయంలో చోటు సంపాదించిన వారు అవుతారు.ఆలయ ధర్మకర్త తలారి



పరశురాముడు మాట్లాడుతూ శ్రావణమాసా లలో అనివార్య కారణాల వలన దూర ప్రాంతాలకు వెళ్లలేని భక్తులకు మూడు ఆంజనేయస్వామి హర్షణ భాగ్యం ఇక్కడే మన కసాపు రం గ్రామంలోని గొప్ప సువర్ణ అవకాశంగా భావించి దర్శించి తరించండి.1.నెట్టికంటి ఆంజనేయస్వామి వారు,2. బాల ఆంజనేయ స్వామి వారు,3. ప్రసన్నాంజనేయ స్వామి వారు.శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో వెలసిన అ 8.9 ఇంచులు ఏకశిలా విగ్రహం ప్రసన్నాంజనేయ స్వామి కృపకు పాత్రలు కావాలని కోరుచూ అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగినది.ఈ రోజు పెళ్లి రోజు జరుపుకుం టున్న పద్మశ్రీ శ్రీనివాస చక్రవర్తి దంపతులు పెళ్లిరోజు నాగరా జు మేస్త్రి కూతురు పుట్టిన రోజు జూటూరు సాయి హర్షిత పుట్టినరోజు ఈరోజు స్వామి అమ్మవారి నిత్య పూజకు సేవకు నిత్య అన్నదానమునకు నగదు రూపంలో సహకారం అందించి ప్రతి సంవత్సరము ఇదే తేదీన నందు శాశ్వత సేవలో ఉంటామని భక్తులు సంతోషంగా తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో కొట్టాల సంజీవ నాయుడు కంబయ్య విమల కిరణ్మయి వీఆర్వో కృష్ణ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

మాజీ మంత్రి దేవినేని ఉమా

నందిగామలో కంది రైతులకు భారీ ఊరట

దేవినేని ఉమా చొరవతో 200 టన్నుల కందుల కొనుగోలుకు మోక్షం

**నందిగామ, జులై 04 - (ప్రజాజ్యోతి)** నందిగామ నియోజకవర్గంలోని వీరులపాడు మండలం చౌటపల్లి, చట్టన్నవరం గ్రామాల కంది రైతులు ఎదుర్కొన్న కందుల కొనుగోలు సమస్యకు మాజీ ఇరిగేషన్ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు సత్వర చర్యలతో పరిష్కారం లభించింది. ప్రభుత్వ మద్దతు ధర రూ. 7,500/- క్వింటాల్‌కు లభించాల్సిన కందులను, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఆగిపోవడంతో రైతులు దళారులకు రూ. 6,000/- కే అమ్మవలసి వచ్చింది, దీని వల్ల బస్తాకు రూ. 1,500/- నష్టం చవిచూసే దుస్థితి నెలకొంది. ఈ పరిస్థితిలో 200 టన్నుల కందులు కొనుగోలు కాకుండా ఉండటంతో, రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. ఈ నష్టం సుమారు 3 కోట్ల రూపాయలకు చేరుకునే ప్రమాదం ఉండగా, రైతులు తమ కందుల బస్తాలతో దేవినేని ఉమా కార్యాలయానికి చేరుకొని, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కందులు అమ్మకపోతే తదుపరి పంట సాగు అసాధ్యమని వాపోయారు.ఈ సమస్యను సీరియస్‌గా స్వీకరించిన దేవినేని ఉమా, కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు నష్టపోకూడదనే సంకల్పాన్ని గొప్పగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదని మా నిర్ణయం అన్నారు. 200 టన్నుల కందులను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి అధికారులు, మిల్లర్లు, కంది వ్యాపారులతో చర్చలు జరిపాము. రైతులను ఆదుకోవడమే మా కర్తవ్యం," అని ఉమా స్పష్టం చేశారు. ఆయన సంబంధిత మిల్లర్లు, వ్యాపారులతో చర్చించి, 200 టన్నుల కందులను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయించడంలో కీలక పాత్ర పోషించారు, దీనితో రైతులు 3 కోట్ల రూపాయల నష్టం నుండి రక్షించబడ్డారు.ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దేవినేని ఉమాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. "మా కందులను సరైన ధరకు అమ్ముకోగలుగుతున్నాము. ఇది మాకు ఆర్థిక భరోసాను, తదుపరి పంట సాగుకు మార్గం సుగమం చేసింది. ఉమా చొరవ, చంద్రబాబు రైతు సంక్షేమ నిర్ణయాలకు మేము రుణపడి ఉంటాము," అని ఓ రైతు ఆనందం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అడుగడుగునా పనిచేస్తుందని, చంద్రబాబు రైతు పక్షపాత విధానాలు, సుపరిపాలన ద్వారా ప్రతి రైతు ఆర్థికంగా




బలోపేతం కావాలని మా లక్ష్యం అని ఈ సమస్య పరిష్కారం దానికి ఒక నిదర్శనం," అని ఉద్ఘాటించారు. ఆయన చంద్రబాబు నిర్ణయాలను సాకారం చేస్తూ, రైతుల సమస్యలను సత్వరం పరిష్కరించడంలో తన నిబద్ధతను చాటారు.సోషల్ మీడియాలో ఈ చర్య విస్తృతంగా ప్రశంసలు అందుకుంది. ఒక ఎక్స్ పోస్ట్‌లో, "దేవినేని ఉమా చొరవ, చంద్రబాబు రైతు సంక్షేమ విధానాలు రైతులకు ఆర్థిక భరోసాను అందించాయి. కూటమి ప్రభుత్వం నిజంగా రైతుల పక్షపాతి!" అని కొనియాడారు. ఈ సంఘటన నందిగామ నియోజకవర్గంలో రైతులకు ఊరటనిచ్చింది మరియు కూటమి ప్రభుత్వం యొక్క రైతు సంక్షేమ నిబద్ధతను, దేవినేని ఉమా యొక్క సమర్థవంతమైన నాయకత్వాన్ని మరోసారి రుజువు చేసింది.

# అంగరంగవైభవంగా వారాహి హోమ కార్యక్రమం

కందదీపాలతో వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఆలయ ప్రధాన అర్చకులు కాకాని పవన్ బాబీ

**కంచికచర్ల, జూలై 4 (ప్రజాజ్యోతి)** వారాహి నవరాత్రులలో భాగంగా తొమ్మిదవ రోజున శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో సాయంత్రం 5 గంటల నుండి ఆలయ ప్రధాన అర్చకులు కాకాని పవన్ బాబీ అధ్వర్యంలో వారాహి హోమం నిర్వహించడం జరిగింది. ఈ హోమం కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్ని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు కంద దీపాలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కాకాని పవన్ బాబీ మాట్లాడుతూ వారాహి హోమం నిర్వహించడం వల్ల అమ్మ వారిని నిష్కపటమైన భక్తితో పూజించే భక్తులందరికీ రక్షిస్తుందని, శక్తివంతమైన వారాహి హోమం ద్వారా వారాహి దేవిని ప్రార్థించడం వల్ల సంపద శక్తి లభిస్తుందని,మీ కష్టాలను తొలిగించి, శత్రువులపై విజయం సాధించడంలో సహాయపడుతుంది, ధైర్యం ఆత్మవిశ్వాసం ప్రసాదిస్తుంది,చెడు కర్మలను తొలిగించి దృష్టత్వం నుంచి రక్షిస్తుందని,మనసిక రుగ్మతలను




తొలిగిస్తుందని తెలిపారు. వారాహి అమ్మవారికి కంద దీపంతో ప్రత్యేక పూజలు వారాహి అమ్మవారికి శుక్రవారం సాయంత్రం 7 గంటలకు కంద దీపాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారాహి నవరాత్రులలో భాగంగా వారాహి అమ్మవారికి సంబంధించిన పూజలలో కంద దీపంతో పూజ ఒకటి అని,కంద దీపం వారాహి అమ్మవారికి సంబంధించిన ఒక ప్రత్యేకమైన దీపం. దీనిని వారాహి దేవి పూజలో ఉపయోగిస్తారని అలయ ప్రధాన అర్చకులు కాకాని పవన్ బాబీ తెలిపారు. ఈ దీపాన్ని కందగడ్డతో తయారు చేయడం జరిగిందని తెలిపారు.కంద దీపం వారాహి దేవికి ఇష్టమైన దీపం గా భావిస్తారని ఈ కంద దీపం వెలిగించడం వల్ల శత్రువు బాధలు దృష్టి దోషాలు తోలిగిపోతాయని అలాగే ధనలాభం భూమి లాభం కలుగుతాయనే భక్తులకు నమ్మకం అని తెలిపారు.

## పేదవాడి గుండెచప్పుడు వంగవీటి మోహన్ రంగా

రాధా రంగ మిత్రమండలి

**కంచికచర్ల, జూలై 04 ( ప్రజా జ్యోతి)** ప్రతి పేదవాడి గుండెచప్పుడు వంగవీటి మోహన్ రంగా అని రాధా రంగ మిత్రమండలి తెలిపారు. మండల కేంద్రమైన కంచికచర్ల గ్రామంలో నెహ్రూ సెంటర్ నందు వంగవీటి మోహనరంగా జయంతి పురస్కరించుకొని శుక్రవారం రాధారంగా మిత్రమండలి సభ్యులు వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారినవర్గాల అభ్యున్నతి కొరకు ఎనలేని పోరాటాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ప్రజలకు వంగవీటి మోహనరంగా భౌతికంగా దూరమైనప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఇప్పటికీ కుల మతాలకు అతీతంగా వంగవీటి మోహన రంగాను ప్రతి ఒక్కరు ఆదరిస్తారని తెలిపారు. వంగవీటి మోహనరంగా ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు ఉప్పు స్వామి, ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి విగ్నేశ్వర రావు, సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ సాంబశివరావు జన్మదిన వేడుకలు




**నందిగామ, జులై 04 (ప్రజా జ్యోతి)** నందిగామ నియోజకవర్గ సీనియర్ జర్నలిస్టు మరియు సేన దినపత్రిక విలేకరి పాలడుగు సాంబశివరావు జన్మదిన వేడుకలను శుక్రవారం సాయంత్రం నందిగామ వర్కింగ్ జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నందిగామ మీడియా మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు సాంబశివరావు కు విలేకరులు ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా మిత్రులు ఏర్పాటు చేసిన కేక్ ను ఆయనతో కట్ చేయించారు. మీడియా మిత్రులందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు సాంబశివరావు మాట్లాడుతూ తన పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన తోటి మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విప్లవ జ్యోతి అల్లూరి 128వ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుకు సన్మానం

ుకేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చేతుల మీదుగా ఘన సత్కారం



**బాపట్ల జులై 4( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో హైటెక్ సిటీ శిల్పకళావేదికలో విప్లవ జ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రత్యేకంగా సత్కరించారు.కృషితో ఎదుగుతున్న యువ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా సేవలందిస్తున్న నరేంద్ర వర్మ రాజు సేవలను సభా వేదికపై పలువురు ప్రముఖులు ప్రశంసించారు. ఈ వేడుకలో రెండు రాష్ట్రాల నుండి వచ్చిన క్షత్రియ సేవా సమితి నేతలు, సంస్కృతిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు త్యాగాలను గుర్తుచేసుకుంటూ, నేటి తరం వారికి స్ఫూర్తిగా నిలిపేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.

## టిడిపి గ్రామ ,మండల స్థాయి కమిటీల నియామకం

మండల పార్టీ అధ్యక్షునిగా నూకరాజు

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** గ్రామ ,మండల స్థాయి కమిటీల నియామకాలను చేపడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నామని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో మండలానికి సహ్మదించిన గ్రామ , మండల స్థాయి కమిటీలను నియామకం సమావేశం ఏర్పాటు చేశారు.బి సమావేశంలో వివిధ విభాగాలకు మండల అధ్యక్షులు నియామకాన్ని చేపట్టారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా నూకరాజు , మండల యువత అధ్యక్షులుగా తమ్మినేని నళిని రాజ్ కాంత్ ( నాని ) , మండల మహిళా అధ్యక్షురాలు గా కూన అమ్మాజీ , మండల ఎస్సీ సెల్ అధ్యాఖులుగా బొత్స అప్పన్న , మండల రైతు విభాగం అధ్యక్షులుగా పేడాడ లక్షుమ్ నాయుడు ను నియమించారు. వీరి నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.





# క్షత్రియ సేవా సంస్థలు చేస్తున్న సమాజ సేవలు ప్రశంసనీయం.

అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాల సభలో మంత్రి నిమ్మల రామానాయుడు.
మంత్రి నిమ్మలను ఘనంగా సన్మానించిన కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్షత్రియ సంక్షేమ పరిషత్,





పాలకొల్లు. ప్రజా జ్యోతి (కొట్టిరామం )జూలై 4.జిల్లాలో పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్షత్రియ సంక్షేమ పరిషత్తు లతోపాటు చక్ర,వేగేశ్న, వసుధ ఫౌండేషన్ లు వంటి క్షత్రియ సేవా సంస్థలు సమాజానికి అందిస్తున్న వివిధ సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లులో కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ఆవరణలో శుక్రవారం కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్షత్రియ సంక్షేమ పరిషత్ సంయుక్తంగా నిర్వహించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128 జయంతి ఉత్సవాలలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనుమూరి బాపిరాజుతో కలిసి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ విప్లవ వీరుడు తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు వీరోచితమైన పోరాట పటిమ విద్యార్థిగా దశ నుండే తనను ఎంతో ఆకర్షించిందని అందువలన తాను రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత అల్లూరి 125వ జయంతోత్సవాలను పాలకొల్లు నియోజకవర్గంలో ఏడాది పొడుగునా 12 నెలల పాటు 12 గ్రామాలలో ఎంతో వైభవంగా జరిపించామని ఈ జయంతోత్సవాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్షత్రియ పెద్దలను పిలిచి సత్కరించామని మంత్రి తెలిపారు. భవిష్యత్తు తరాల వారికి అల్లూరి సాహసాన్ని, పోరాటాన్ని తెలియజెప్పడానికి జయంతి ఉత్సవాలు జరిపించామన్నారు. పాలకొల్లు నడిబొడ్డున గాంధీ బొమ్మల సెంటర్లో జాతీయ నాయకుల విగ్రహాల చెంత అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యడం సముచితంగా ఉంటుందని భావించి అక్కడే స్థలం కేటాయించి క్షత్రియ సంక్షేమ పరిషత్ సహకారంతో అల్లూరి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలకొల్లు మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ నిర్మాణాలకు ఒకదానికి అల్లూరి సీతారామరాజు పేరు పెడతామని తెలిపారు. క్షత్రియ సంక్షేమ పరిషత్ నుండి ఎన్నో సేవలందించిన ఆడిటర్ రామరాజు కాంశ్య విగ్రహం ఛాంబర్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేస్తామన్నారు. పాలకొల్లు నియోజవర్గం ఎమ్మెల్యేగా తనను మూడుసార్లు గెలిపించినందుకు ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తున్నానని మంత్రి తెలిపారు. తబలా పాల్గొన్నారు. మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు ఎంపీగా మంత్రిగా ఎమ్మెల్యేగా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి ప్రజల మధ్య తిరుగుతూ సేవలందిం చేవారని మంత్రి నిమ్మల అన్నారు. ఆయన సతీమణి అన్నపూర్ణతో కలిసి ఎంతోమందికి వైద్య సహకారం అందించారని కొనియాడారు. తిరుపతి దేవస్థానం చైర్మన్ గా కనుమూరి ఎన్నో సేవలు అందించరన్నారు. సభలో పాల్గొన్న మాజీ ఎంపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనుమూరి బాపిరాజు మాట్లాడుతూ మన్యం వాసులకు జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. క్షత్రియులు కొవ్వొత్తి లాంటి వారిని ఇతరులకు సేవలు అందించటంలో ముందుంటారని అది క్షత్రియ ధర్మం అని పేర్కొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు నాయకుడు కాదని ఆయనొక సేవకుడని ప్రజలకు సేవ చేయడమే భాద్యత గా బావించి పనిచేస్తారని అన్నారు. నాయకుడిగా కాకుండా సేవకునిగా పనిచేసేవారికి సేవలో ఉన్న తృప్తి నాయకత్వంలో ఉండదని బాపిరాజు పేర్కొన్నారు. పాలకొల్లు క్షత్రియ పరిషత్ చాలా మంచివారని సేవా కార్యక్రమానికి ముందుంటారని అంతా కలిసికట్టుగా ఉండటం పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ ఉన్నదన్నారు. ఈ సభలో పలువురు ప్రతిభావంతులయిన విద్యార్థులకు క్షత్రియ సంక్షేమ పరిషత్ ఇచ్చిన స్కాలర్ షిప్ నగదును మంత్రి నిమ్మల రామానాయుడు కనుమూరి బాపిరాజులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు ను కనుమూరి బాపిరాజులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సభకు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షత వహించగా క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూరిబాబు, కె వి ఎస్ వర్మ అతిధులను స్వాగతించారు క్షత్రియ సంక్షేమ పరిషత్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరాజు, రామకృష్ణంరాజు రంగరాజు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ స్థానిక టిడిపి బిజెపి జనసేన నాయకులు కోడి విజయ భాస్కర్ నాయుడు కర్నేని గౌరు నాయుడు మామిడిశెట్టి పెద్దిరాజు కోడి విజయభాస్కర్ గొట్టుముక్కల సూర్య సూర్యనారాయణ రాజు పెన్మెత్స రామబద్రిరాజు పి బుద్ధరాజు ఉన్నమట్ల కపర్ధి యర్రంశెట్టి పద్మారావు బోణం నరసయ్య బోణం నాగరాజు తులా రామలింగేశ్వరరావు జక్కంపూడి కుమార్ పాముల రజిని క్షత్రియ సంక్షేమ పరిషత్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అల్లూరి సీతరామరాజు స్ఫూర్తితో మన హక్కులు కోసం పోరాడుదాం






స్వేచ్ఛ కోసం పోరాడటం పాపం కాదని అది మన హక్కు అని చెప్పిన అల్లూరి మాటలు నేటి విద్యార్థులందరికీ ఎంతో స్ఫూర్తి ప్రదాత అని అలాంటి వీరుని స్మరించుకొని మన విద్యా హక్కులు, అందరికీ విద్యా అందె వరకు మన పోరాటం చేసి సాదించుకోవాలని ఏది నాయకులు తెలిపారు. శుక్రవారం నెహ్రూ మునిసిపల్ ఉన్నత పాఠశాల లో అల్లూరి సీతారామా రాజు 128 వ జయంతి సందర్భంగా ఘనంగా విద్యార్థులు, నాయకులు నివాళులు అర్పించారు. పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతు అల్లూరి సీతారామా రాజు గొప్ప స్వాతంత్ర సమరయోధుడు అని చిన్న వయసులో నె దేశ భక్తి నర నరనా పెంచుకున్న గొప్ప నాయకుడు అని మన ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి అవ్వడం మన అదృష్టం అని అలాంటి వారి స్ఫూర్తితో దేశ నిర్మాణం లో విద్యార్థులు భాద్యతగా ఎదగాలని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శివ, నగర ఉపాధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ నేడు ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం అంటే దేశంలో విద్యా అందరికీ అందేలా, అది పూర్తి చదువు అందరికీ సమానంగా అందేలా మన పోరాటాలు చేయాలనీ, అల్లూరి బాట లో విద్యార్థులు నడవాలని అన్నారు. నేటి విద్యార్థులు సినిమా హీరోల కంటే నిజమైన స్వాతంత్ర్యం కోసం పోరాడి జీవితలను దేశం కోసం అర్పించిన వారిని హీరో లుగా భావించి వారి అడుగు జాడలో నడవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు అజయ్, మార్క్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు"అల్లూరి సీతారామరాజు జీవితం నేటికి ఆదర్శప్రాయం

జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపీఎస్..



**శ్రీకాకుళం జులై 04 ప్రజా జ్యోతి న్యూస్:** మన్యం వీరుడు"అల్లూరి సీతారామరాజు జీవితం నేటికి మనందరికీ ఆదర్శప్రాయం అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కొనియాడారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా మనందరం గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యం దోపిడిని ఎదుర్కోవడానికి గిరిజనలు, బలహీనులు,పేదవారుకు అండగా నిలిచి విప్లవ యోధులుగా తయారుచేసి 27 ఏళ్ల వయసులో కోయ్యూరు మండలంలో మే 7,1924న తెల్లదొర్లకు బందీ కాబడి వీర మరణం పొందిన సమర మహాయోధుడు అల్లూరి సీతారామరాజు అని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆయన యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర ఉద్యమం సాధన విప్లవం తోనే సాధ్యమవుతుందని భారతదేశానికి చాటిన గొప్ప విప్లవ జ్యోతి సీతారామరాజు నేడు భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన యొక్క ఉద్యమ పోరాట స్ఫూర్తి మనందరికీ ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కెవి రమణ,డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఏవో సీ.హెచ్ గోపీనాథ్, సిఐలు దేవుల్లు, శ్రీనివాస్, శ్రీను,ఆర్ఐ, నర్సింగరావు,ఇతర పోలీసు అధికారులు, పోలీసు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్ల రిజిస్ట్రేషన్ సమస్యపై కేంద్ర మంత్రికి ఎంపీ మద్దిల గురుమూర్తి లేఖ

**జూలై 4, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అనేకమంది విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్లు పర్మినెంట్ మెడికల్ రిజిస్ట్రేషన్ పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాకి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లేఖ రాశారు. ఈ లేఖలో ఎంపీ వివరిస్తూ, విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన యువ డాక్టర్లు భారతదేశంలో ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ ను విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారని, అంతేకాక నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేశారని పేర్కొన్నారు. అయితే, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రదానంగా కోవిడ్ సమయంలో ఆన్‌లైన్ తరగతుల గుర్తింపు పై స్పష్టత లేకపోవడం, డాక్యుమెంటేషన్ విధానాలు మారడం, నేషనల్ మెడికల్ కమిషన్ స్పష్టమైన ఆదేశాలు లేకుండా, విదేశీ యూనివర్శిటీలకు సాధ్యంకాని ఫార్మాట్‌లలో కంపెన్సేషన్ సర్టిఫికేట్‌లను కోరడం వల్ల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ దరఖాస్తులో జాప్యాలను, తిరస్కరణలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల వల్ల యువ వైద్యులు, పీజీ కోర్సులకు దరఖాస్తు చేసుకోలేక, ఉద్యోగ . ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తక్షణమే జోక్యం చేసుకొని, ఆంధ్రప్రదేశ్ వైద్య మండలికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఎంపీ గురుమూర్తి కోరారు. అంతేగాక, ఇప్పటికే ఇంటర్న్‌షిప్ పూర్తి చేసినవారికి ఒక ప్రత్యేక రాయితీగా పర్మినెంట్ రిజిస్ట్రేషన్ మంజూరు చేస్తే అనేకమంది అభ్యర్థుల భవిష్యత్తు నిలదొక్కుకుంటుందని తెలిపారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని కలిసిన జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ శైలజ.



**జూలై 4 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి జిల్లా అదనపు వైద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శైలజ శుక్రవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో టీబి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని డాక్టర్ శైలజ తుడా చైర్మన్ ని కోరారు. టీబీ సోకిన వారికి పౌష్టికాహారం, నెలసరి మందులను ఉచితంగా అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబి నిర్మూలన సూపర్వైజర్స్ మురళి, లోకేష్, మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండల నడుమ రేషన్ కోసం గిరిజన గ్రామాల ప్రజల పడుతున్న అవస్థలు.



**పాతపట్నం జూలై 04 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలోని గొట్టిపల్లి పంచాయతీలో గొట్టిపల్లి నందు చుట్టుపక్కల కొండల నడుమ గిరిజన గ్రామస్థులు రేషన్ కోసం అవస్థలపడుతున్న వారిని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కలిసారు. వారితో మాట్లాడుతూ వాళ్ళు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు సుమారు రెండు మూడు రోజుల నుండి రావటం వెళ్ళటం జరుగుతుందని రేషన్ ఇవ్వకపోతే మరల పలుమార్లు తిరగాల్సి వస్తుందన్నారు. రేషన్ అందక అందిన తర్వాత అక్కడి నుండి తమ గ్రామాలకు తీసుకు వెళ్ళటం కష్టమవుతుందన్నారు. డబ్బులు ఉన్నవారు ఆటోలు కట్టించుకు వెళ్తున్నారని అవకాశం లేని వారు నెత్తిన మూట పెట్టుకుని కొండల మధ్య నడక దారిన మోసుకు వెళ్లాల్సి వస్తోందని ఆమె దగ్గర వాపోయారు.కొండల నడుమ రేషన్ బియ్యం మోసుకు వెళ్తూ అవస్త పడుతున్న వృద్ధురాలి బాధను చూసి చలించిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి. ఆమె మోస్తున్న బియ్యం మూటను అందుకొని చేయి పట్టుకొని చేయూతను అందించి సురక్షిత ప్రాంతానికి దించారు.


## శ్రీ శక్తి పీఠం వారాహి అమ్మవారి సేవలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి...



**జూలై 4 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రామచంద్రాపురం మండలం రాయలచెరువు కట్టపైకి వెలసిన శ్రీ శక్తి పీఠంలోని వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు శ్వేత వారాహి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న దివాకర్ రెడ్డి గారికి ఆలయ అధికారులు, అర్చకులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. పండ్లు పూలు, పసుపు, కుంకుమ చీరతో తుడా చైర్మన్ అమ్మవారికి సారెను సమర్పించారు. అనంతరం శ్వేత వారాహి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా వారాహి అమ్మవారి పైన వెలసిన దుర్గాదేవి అమ్మవారి ని దర్శించుకుని ముడుపులు కట్టారు. అనంతరం కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామిని, మాత శ్రీ రమ్యానంద భారతి స్వామిని దర్శించి వారి వద్ద ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ మహిమాన్వితమైన శక్తి పీఠాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారాహి అమ్మవారికి మహిమాన్వితమైన శక్తులు ఉన్నందున ప్రజలు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారని పేర్కొన్నారు. శక్తిపీఠం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. శక్తి పీఠానికి విచ్చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని రామచంద్రపురం తెలుగుదేశం పార్టీకి నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు.

## సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో

కర్నూలు ఎంపీ. బస్తీ పాటి నాగరాజు. మరియు జిల్లా అధ్యక్షులు
శ్రీ పాలకుర్తి తిక్కా రెడ్డి. నియోజకవర్గం పరిశీలకులు పూలనాగరాజు
స్టేట్ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళబొజ్జమ్మ



**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం నందు సూపరిపాలన లో తొలి అడుగు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మన కర్నూలు ఎంపీ. బస్తీ పాటి నాగరాజు గారు. మరియు జిల్లా అధ్యక్షులు శ్రీ పాలకుర్తి తిక్కా రెడ్డి గారు. నియోజకవర్గం పరిశీలకులు పూల నాగరాజు గారు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతున్న స్టేట్ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు మాట్లాడుతూ కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేసి డోర్ టూ డోర్ క్యాంపైన్ గురించి కొన్ని సూచనలు చేశారు దేవనకొండ మూగి తాత దరగా కమిటీ హాలు నందు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అన్ని కుల సంఘాల అధ్యక్షులు నాయకులు క్లస్టర్. యూనిటీ. బూత్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపివేయాలి.



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకల్లో కర్నాకుల డిమాండ్. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపివేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు.బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, ఆదివాసీల కోసం,గిరిజన హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను పురస్కరించుకొని కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్ణాకులు వీరాంజనేయులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఎవరికోసం అయితే పోరాటం చేసి అడవి సంపదను కాపాడుకుంటూ వచ్చాడో అలాంటి గిరిజనులను, అమాయక ప్రజలను ఆపరేషన్ కగార్ పేరుతో చంపి వేస్తున్నారని విమర్శించారు. ఆపరేషన్ కగార్ అనేది కేవలం అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికే ప్రధాన కారణమని కర్నాకుల అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి,మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బి. రమేష్,పి డి ఎస్ యు(వి) రాష్ట్ర కార్యదర్శి, కె సతీష్, ఎ ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, డాన్ శ్రీను, కర్నాకుల సూరిబాబు, తోట వెంకన్న,కర్రి కుట్టయ్య, అధిక సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్..



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కిర్లంపూడి మండలం టిడిపి నేతలు .... కూటమి పాలనలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి వ్యాఖ్యానించారు. శుక్రవారం కిర్లంపూడి మండలం వీరవరం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కిర్లంపూడి మండలం ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జి వీరం రెడ్డి కాశిబాబు పాల్గొన్నారు. వైసిపి హయాంలో పరదాల పాలన నడిచేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని వారు వ్యాఖ్యానించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. నేరుగా ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. . అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఒకటవ తారీఖునే ఠంచనుగా పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, గ్రామాల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాల్లో కూటమిపాలన ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెకానిక్స్ డే ఘనంగా డైమ్లర్ పుట్టినరోజు సందర్భంగా బాపట్లలో వేడుకలు





**బాపట్ల జూలై 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రపంచంలో మొట్టమొదటిసారిగా 1885లో ద్విచక్ర వాహనం రూపొందించిన డైమ్లర్ పుట్టినరోజును ప్రపంచవ్యాప్తంగా మెకానిక్స్ డేగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో మెకానిక్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి .బాపట్లలో భావపురి టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మెకానిక్ సోదరులతో కలిసి అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. అధ్యక్షుడు పల్నాటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ ఏజాస్ భారీ కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు.వేడుకల అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు దాయనేని ధర్మారావు ఆదేశాల మేరకు, మెకానిక్స్ సమస్యలపై వినతిపత్రం బాపట్ల కలెక్టర్ జె. మురళి గారికి అందజేశారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి నివేదిక పంపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ బాపట్ల జిల్లాలో సంవత్సరం పూర్తయిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.

# యలమంచిలి మండల ఎం.ఆర్.ఓ. వినతి పత్రం అందించిన బీసీ నాయకులు.

**రాష్ట్రంలో ఉన్న బీసీ.యస్ స్సి, ఎస్టీ.మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెస్ ఛార్జీలు.బాకాయలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని.**



**యలమంచిలి జులై 4 ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ఆర్థికంగా వెనుకబడిన, బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, చేతివృత్తులు చేసుకునే, సంచార జాతుల,కులాల్లో చదువుకునే స్టూడెంట్స్ కి ఫీజు రేయంబర్స్మెంట్, మెస్ చార్జీలను, కూటమి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా, యలమంచిలి మండలం, ఎంపిడిఓ,మరియు తాసిల్దార్ కి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ముద్దాడ గణేష్ భవాని యాదవ్,వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 90 % పైగా ఉన్న వెనుకబడిన తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని. కార్పొరేట్ విద్యా సంస్థల లో. విద్య సంవత్సరం పూర్తి అయిన వారికి విద్య సంస్థల యాజమాన్యం పూర్తిగా ఫీజులు చెల్లించాలని తల్లిదండ్రులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. లేనిఎడలా విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాబట్టే రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకున్న వెళ్ళి కేంద్ర ప్రభుత్వం నుంచి దశల వారీగా నిధులు సమకూర్చుకుని,పేద మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవాలి అని రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ని కోరుకుంటున్నామని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న విద్య విధానం చాలా అభినందించ విషయం అని ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ అధ్యక్షులు పొన్న మండ ముత్యాల రావు. మండల మహిళ అధ్యక్షురాలు,గుబ్బల దుర్గ రాజేశ్వరి. ఆలపాటి రవికుమార్. కర్రి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవ తో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**ఎన్నో ఏళ్లుగా పడుతున్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం**

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కేశవదాసుపురం గ్రామ ప్రజలు గత ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సమస్యలతో బాదపడుతున్నారు. దీంతో ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని టి.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు,మాజీ సర్పంచ్ గాడు నారాయణ రావు ప్రజల సమస్యలను ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి. యూ .సి చైర్మెన్ కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీనికి స్పందించిన ఆయన తక్షణమే ఉన్నత అధికారులకు గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఉన్నత అధికారులు ఏ.డి.ఈ , ఏ.ఈ ,డి.ఈ స్పందించి గ్రామంలో లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కు,ఉన్నత అధికారులకు ప్రజలు హర్షం వ్యక్తం కృతజ్ఞతలు తెలిపారు.

## రెవెన్యూ కార్యాలయంలో నూతన భాధ్యతలు స్వీకరణ

**డిప్యూటీ తహశీల్దార్ గా ఎస్ శ్రీధర్**

**మండల రెవెన్యూ పరిశీలకులుగా ప్రశాంతి**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఇటీవల చేపడుతున్న బదిలీలలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పలువురు నూతన భాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దార్ గా ఎస్ శ్రీధర్ మూడు రోజుల క్రితం భాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో కలెక్టర్ సీసీ గా విధులు నిర్వహించారు. పొందూరు ఇంచార్జి తహసీల్దార్ గా విధులు నిర్వహించిన వెంకటేష్ రామానుజుల బూర్జ మండల రీ సర్వే డిటి గా భాధ్యతలు చేపట్టారు. ఈయనతో పాటు పొందూరు మండల నూతన రెవెన్యూ పరిశీలకులు ( ఆర్. ఐ) గా ప్రశాంతి భాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో విజయవాడ సెక్రటేరియట్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు. ఇక్కడ ఆర్. ఐ విధులు నిర్వహించిన శ్రీనివాస్ వంగర మండలానికి రీ సర్వే డిటి గా బదిలీ అయ్యారు. ఈయనతో పాటు పొందూరు రీ సర్వే డిటి గా పనిచేసిన కూన వైకుంఠ రావు ఆమదాలవలస సివిల్ సప్లై డిటి గా భాధ్యతలు చేపట్టారు. నూతన భాధ్యతలు చేపట్టిన అధికారులకు మండల రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు.

## శ్రీకృష్ణ దత్తసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారికి సారె సమర్పణ



**గుంతకల్లు జులై 4 (ప్రజా జ్యోతి):** శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున వారి సన్నిధిలో ఆషాఢమాసం సందర్భంగా శ్రీకృష్ణ దత్తసాయి సేవా సమితి అధ్యక్షురాలు సాహితీరెడ్డి ఆధ్వర్యంలో ఆ సమితి సభ్యులు, కోఆర్డినేటర్స్, శివసేవకులు, 500 మంది భక్తులు శ్రీ భ్రమ రాంబాదేవి అమ్మవారికి సారె సమర్పించా రు.ఇందులో భాగంగా పసుపు, కుంకుమ,పలు రకాల పూలు, పండ్లను అందించారు. శ్రీమల్లికార్జున స్వామివారికి, బయలు వీరబద్రస్వామివారికి, సాక్షిగణపతిస్వామివారికి, పలు ఉపాలయాల దేవతా మూర్తులకు వస్త్రాలను కూడా సమర్పించారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క సేవకులకు శ్రీ దత్త సాయి సేవ సమితి అధ్యక్షురాలు సాహితి రెడ్డి 500 మంది సేవకులకు చీర పసుపు కుంకుము తాంబూలాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు శ్రీ దత్త సాయి సేవ సమితి సభ్యులు వివిధ జిల్లాల నుండి వచ్చిన శ్రీ దత్త సాయి సేవ సమితి కోఆర్డినేటర్స్ సేవకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కార్డెన్ సెర్చ్

**విస్తృతంగా పలు వీధుల్లో పోలీసుల తనిఖీలు**

**అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా చర్యలు**

**సరైన వాహన పత్రాలు లేని ఆటో సీజ్**

**ఎస్. ఐ సత్యన్నారాయణ**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ అన్నారు. జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గాంధీ నగర్ 1,2,3 లలో తన సిబ్బంది తో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి తనిఖీలు చేపట్టారు. అక్రమ నిల్వలు ,అనుమానిత వ్యక్తులు , సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ అక్రమ మద్యం బెల్టు షాప్ల , గంజాయి విక్రయాలు ,చోరీలు నివారణే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో ఎటువంటి నిషేధిత వస్తువులు ,గంజాయి , బెల్టు షాపులు,అక్రమ మద్యం ,అనుమానిత వ్యక్తులు ఏది లభ్యం కాలేదన్నారు. తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేని ఒక ఆటో సీజ్ చేయడం జరిగిందని తెలిపారు

# శాశ్వత ప్రజాదరణ పొందిన నాయకుడు వంగవీటి మోహనరంగా.

## మోహనరంగా జయంతి సభలో మంత్రి నిమ్మల రామానాయుడు .

**పాలకొల్లు. ప్రజా జ్యోతి. ( కొట్టి రామం) జూన్ 4.** రాష్ట్ర వ్యాప్తంగా శాశ్వత ప్రజాదరణ పొందిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మాజీ శాసన సభ సభ్యులు వంగవీటి మోహన రంగా 78 వ జయంతి సందర్భంగా పాలకొల్లుమారుతీ సినిమా హాల్ సెంటర్ లోని వంగవీటి విగ్రహం వద్ద మండెల రజనీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమం లో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ నాడు మోహన రంగా తాడిత,పీడిత, వర్గాల సంక్షేమానికి పాటుపడ్డారని తక్కువ సంవత్సరాలు శాసన సభ్యులు గా వున్నా..... ముఖ్యమంత్రి స్థాయి శాశ్వత ప్రజాదారణ పొందిన ఏకైక నాయకులు దివంగత రంగా అ ని అన్నారు. రంగా అభిమానులు సేవా కార్యక్రమం చేయ్యడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ కాపుసంక్షేమ సంఘకన్వీనర్ వంగా నరసింహారావు , శ్రీ కృష్ణ దేవ రాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం ప్రజా నేత వంగవీటి రంగా పేరును కృష్ణా జిల్లా కు పెట్టాలని మాతో పాటు ఎంతోమంది కోరుతున్న ఈ కోరికను ప్రభుత్వం దృష్టి కి తీసుకువచ్చి అమలు చేసేలా చూడాలని సభలో మంత్రి నిమ్మలను కోరారు. దీనిపై స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు అభిమానులు శాశ్వతం గా గుర్తుంచుకునేలా మీకోరిక అమలయ్యేందుకు నా వంతు సహకారం అందిస్తానని హర్షద్వానాలమధ్య తెలిపారు. రంగా అభిమానులు అందరూ కలిసి పదివేల రూపాయలును ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న స్థానిక ఒక నిరుపేద ఒంటరి మహిళ పడిచొప్ప మంగాదేవికి మంత్రి నిమ్మల రామా నాయుడు గారు చేతులమీదుగా ఆర్థిక సాయంగా అంద చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ బాబ్జి, మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, మేకా శేషుబాబు వైయస్సార్ పార్టీ ఇంచార్జి గుడాల గోపి, గుణ్ణం నాగబాబు, ముచ్చర్ల శ్రీరామ్ బోనం చిన బాబు, పెనుమాక రామ్మోహన్, కోడి విజయభాస్కర్ చెవ్వాకుల నరేష్ బాబు పెంద్ర వీరన్నలి , నడపన గోవిందరాజులు నాయుడు, బల్లెం ప్రశాంత్,జక్కంపూడి



కుమార్,ఉన్నమట్ల కపర్థి, తులా రామలింగేశ్వర రావు, పెచ్చేట్టి బాబు ,జీ వి, మామిడిశెట్టి పెద్దిరాజు,డోనే నాయుడు, చుండూరి రంగయ్య నాయుడు,విద్యంశెట్టి సుబ్బారావు, యాతం రమేష్, సిరిగినీడి రామారావు, కటారీ నాగేంద్ర కుమార్, కారుమూరి నరసింహారావు, మైగాపుల పద్మజ, వీరామహిళ రియా, శిడగం సురేంద్ర, చినిమిల్లి గణపతి, కోరాడ శ్రీనివాస్,బోనం నాని, వీరా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు, కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనండి.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9వ తేదీ బుధవారం జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కె రాజా రామ్మోహన్ రాయ్ పిలుపు.

**పోడూరు / ఆచంట, జులై 4,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9వ తేదీ బుధవారం జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాజా రామ్మోహన్ రాయ్ పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం ఆచంట గ్రామంలో శుక్రవారం ఆచంట కచేరి సెంటర్లో ప్రచార యాత్ర ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ వైట్లఉషారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ మన దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక లేబర్ కోడ్స్



తెచ్చిందని దీన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారని అన్నారు.రాష్ట్రంలో లేబర్ కోడ్ లు రాకుండానే చంద్రబాబు ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం తదితర పరిష్కారానికి జూలై 9న సమ్మె చేయాలని కార్మిక సంఘాలు,ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని



ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంద సూరిబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్, ఆశా వర్కర్ల జిల్లా కార్యదర్శి దిగుపాటి జ్యోతి, సిఐటియు నాయకులు పి.మోహన్ రావు, పిల్లి ప్రసాద్, కాకర వెంకటేశ్వర్లు, దాసిరెడ్డి కోటేశ్వరరావు, కేత నాగాంజనేయులు, పారుపల్లి ఏసురత్నం, తలపూరి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, నెక్కంటి కృష్ణమూర్తి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ వి ఎన్ శర్మ, మైలే విజయలక్ష్మి గుత్తుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు

రాష్ట్ర పియుసి చైర్మన్ మరియు ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్.
కూటమి సుపరిపాలనతో ప్రతి ఇంటికి లబ్ధి
ఏడాది సుపరిపాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు

**బూర్జ (ప్రజాజ్యోతి) జులై 4 :** అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్ళుగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించిన ఏడాది సుపరిపాలనతో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని రాష్ట్ర పియుసి చైర్మన్ మరియు ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. ప్రభుత్వ చేపట్టిన సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బూర్జ మండలం అప్పల పేట గ్రామంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు తమకు పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని ప్రధానంగా తల్లికి వందనం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి 13వేలు చొప్పున , ఉచిత గ్యాస్ సిలిండర్, పెంచిన పెన్షన్ సొమ్ము, గుంతలు లేని రోడ్లు వంటివి అమలు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరింది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నేటి కూటమి ప్రభుత్వంలో ఏడాది పాలన తీరును బేరిజు వేసుకుంటూ కూటమి ప్రభుత్వ పనితీరును మెచ్చుకుంటున్నారన్నారు .వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ వెయ్యి రూపాయల పెంపు ఐదేళ్లు పట్టగా నేడు ఒకేసారి పెంచి అందజేశామన్నారు. వృద్ధులు, వితంతువులకు వెయ్యి రూపాయలు, దివ్యాంగులకు మూడు వేలు, పది వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. నాడు విధ్వంసం పాలన సాగితే నేడు నిర్మాణ దిశగా పయనిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు ఆశీర్వదించాలని... ప్రజల రుణం తీర్చుకునే విధంగా సేవకునిగా పని చేస్తానని రవికుమార్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో సంబంధితఅధికారులు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరికట్ల విశ్వ ప్రసాద్, సర్పంచ్ కొరికాన రాజు, దేవాడ శ్రీను ,మొదలవలస రమేష్ , గోపి మాస్టర్ , పి.కన్నం నాయుడు . రాంజీ . తదితర నాయకులు పాల్గొన్నారు

# సేవా స్ఫూర్తికి సంబరాలు

దిగ్విజయంగా ఏడాది పాలన పూర్తి
కలెక్టర్ వెంకట మురళి కి అభినందన వెల్లువ

**బాపట్ల జూలై 4( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా కలెక్టర్‌గా జె. వెంకట మురళి బాధ్యతలు చేపట్టి ఏడాది కాలాన్ని ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో గడిపారు. జిల్లా అభివృద్ధి రంగాల్లో కొత్త దిశలను సూచిస్తూ,బాపట్ల జిల్లాలో బాధ్యతతో కూడిన పాలనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు కలెక్టర్ మురళి ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరిస్తూ జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా రేపల్లె ఆర్డీవో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి ఏ డి ఐ ఎన్ పి ఆర్ మోహన్ రాజ్ కలెక్టర్ కార్యాలయ స్టాప్ పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సందర్భంగా కలెక్టర్ మురళి కి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు జిల్లా ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా శ్రమిస్తున్న కలెక్టర్ నిబద్ధతకు ప్రతి ఒక్కరూ ప్రశంసల వర్షం కురిపించారు ప్రజా సేవే పరమోద్ధేశమనే నినాదంతో అధికార వ్యవస్థను ప్రజలకు దగ్గరగా తీసుకురావడంలో కలెక్టర్ పాత్ర ప్రాధాన్యతను పొందిందని పలువురు పేర్కొన్నారు.కలెక్టర్ మురళి



మాట్లాడుతూ, ఈ ఏడాది తనకు ఒక గొప్ప అనుభవంగా మారిందని, జిల్లా అభివృద్ధిలో అన్ని విభాగాలతో సమన్వయం కొనసాగుతుందని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి క్షణం తనకు గర్వకారణమని, సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయ వాతావరణం అభినందనలతో, సంతోషాల వర్షంతో మైమరిపించింది.

## తాడిపూడి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ముప్పిడి



**తాళ్లపూడి మండలం ,జూలై4, ప్రజాజ్యోతి న్యూస్** తాడిపూడి గ్రామంలోశుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టేమన్నారు, ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు త్వరలో కూటమి చేపట్టబోయే కార్యక్ర మాలు డోర్ టు డోర్ సందర్శించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు తెలియజేశారు ఈకార్యక్రమంలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు నామా వెంకట సుబ్బారావు( కొండబాబు) తాళ్లపూడిమండలపార్టీఅధ్యక్షుడునామనపరమేశ్వరరావు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు సిద్ధన రాధాకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి సత్యనారాయణ, తదితర మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా



**(ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జూలై 04** కర్నూలు బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన భారతీయ విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు సేవలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వి. హరీష్ కుమార్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మల్లేష్ కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, సోమేశ్, మల్లికార్జున, మల్లేశ్, ఉల్గొజీ రావు, బాల శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కళాశాల సిబ్బంది, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు.

## గుతురు పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సాగిని బాబురావు పడాల్.

ప్రధాన కార్యదర్శిగా వంతల లక్ష్మణరావు.



**అనంతగిరి. జూలై 4.ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు మండలం తెలుగుదేశం పార్టీ ఎన్నికల అబ్జర్వర్ వంతలనాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నాడు పాడేరు మండలం.గుతురుపంచాయతీకేంద్రంలో తెలుగుదేశం పార్టీ పంచాయతీ కేంద్రంలో పంచాయతీ కమిటీ ఎన్నికల నిర్వహణ జరగగా పంచాయతీ కమిటీ అధ్యక్షుడిగా బాబురావు పడాల్. ప్రధాన కార్యదర్శగ వంతల లక్ష్మణరావు. సభ్యులుగా సహాబ్.బోయిన కొండబాబు. సాలె గంగాధరంలు ఎన్నికైనట్లు అబ్జర్వర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకురాలు మాజీ మంత్రి మనీ కుమారి. రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిల్లోరమేష్ నాయుడు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వంజంగి కాంతమ్మ. క్లస్టర్ ఇంచార్జ్ వెంకటరమణ. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ రాణి. రాష్ట్ర యువత కార్యదర్శి సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారుఅనంతరం ఎన్నికైన నాయకులుచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

## రంగా ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి.

తోరం పోసి బాబు ఆధ్వర్యంలో రంగా జయంతి



**తాళ్లపూడి, జూలై 4, ప్రజాజ్యోతి న్యూస్** బడుగు బలహీన వర్గాల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా తాళ్లపూడి మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వేగేశ్వరపురం గ్రామంలో తోరం పోసిబాబు ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్ లతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాపు జాతి ముద్దుబిడ్డ రంగ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకు వెళుతూ అందరికీ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపా. వినోద్ కుమార్, ఉప్పులూరి రామకృష్ణ, కొమ్మిరెడ్డి మణికంఠ, దూసనపూడి శివ, దూసనపూడి ఫణీంద్ర, మరియు కాపు యువత పాల్గొన్నారు

# నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలి

**తహసిల్దార్ సయ్యద్ పోదూరులో**
**మధ్యాహ్నం భోజనం పరిశీలన**
**వంట నిర్వాహకులకు సూచనలిచ్చిన తహసీల్దార్**



**నమస్తే భారత్, పోదూరు, జులై- 4 :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత ఉండాలని పోదూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. పోదూరు కల్నల్ డి ఎస్ రాజు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచి, నాణ్యతలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు ఆహారం తయారీని పరిశీలించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుచి, శుచి కరమైన భోజనం అందించాలని, నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. ఫిర్యాదులువస్తే ఉపేక్షించి లేదని హెచ్చరించారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, రెవెన్యూ, విద్యాశాఖ సిబ్బంది బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గుడ్ న్యూస్ ప్రధానమంత్రి ఫసల్ భీమనమోదు చేసుకోండి .

**మండల వ్యవసాయ అధికారి.సురేష్ కుమార్ యాదవ్...**

**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన రైతు సేవ కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్.మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన 2016 లో ప్రారంభించబడింది. ఇది వివిధ దురదృష్టకర సంఘటనల కారణంగా రైతులు ఎదుర్కొనే ఆర్థిక నష్టాలకు కవరేజీని అందించే పథకం. ఇది స్థానిక నష్టాలు, పంటకోత తర్వాత నష్టాలు, ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, తెగుళ్ళు, పంట వ్యాధులు మొదలైన వాటి వల్ల కలిగే పంట వైఫల్యాన్ని కవర్ చేస్తుంది. ఈ పథకం 'ఒక దేశం, ఒక పంట, ఒక ప్రీమియం' అనే నినాదంతో పనిచేస్తుంది మరియు భారతదేశంలోని రైతులకు సరసమైన పంట బీమాను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన లక్ష్యం భారతదేశంలో భీమాలో పంట వ్యాప్తిని విస్తరించడం, ప్రధానంగా దేశంలోని మొత్తం సాగు విస్తీర్ణాన్ని కవర్ చేయడం. 2025 -26 కు సంబంధించి నా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ముఖ్యంగా కంది ఉల్లిగడ్డ ఎర్ర మిరపకాయ జొన్నలు వరి మొక్కజొన్న సజ్జలు మొదలగు పంటలు ఈ స్కీం కింద రావడం జరుగుతుంది అన్ని పంటలకు 31 జులై 2025 చివరి తేదీ కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు, వేరుశెనగ ప్రతి పంటలు మాత్రం వాతావరణ భీమా కింద వర్తిస్తాయి వాటికి సంబంధించిన ప్రీమియంలు క్రింద తెలపబడున అన్నదాత సుఖీభవ కు సంబంధించి ఎవరికైనా అనుమానాలు ఉంటే ఆర్ ఎస్ కె సిబ్బంది వద్ద గ్రీవియన్స్ పోర్టల్ ఓపెన్ చేయబడినది రైతులకు అనుమానాలు ఉంటే ఆ పోర్టల్ లో వారి యొక్క ఫిర్యాదులు పొందుపరచగలరు ఆయన తెలియజేశారు. ఈ ఖరీఫ్ కు సంబంధించి పంట నమోదు కార్యక్రమం మొదలు అవుతున్నందున రైతు లు మీకు సంబంధించిన బ్యాంకు బుక్కు ఆధార్ కార్డు పంట నమోదు ప్రొఫార్మా ఆర్ ఎస్ కె నందు సిబ్బందికి ఇవ్వాలని తెలియజేశారు, వివరాలు రైతు ప్రీమియం వాటా /ప్రతి ఎకరంకు కొర్ర -32 రూపాయలు మొక్కజొన్న- 66రూపాయలు ఉల్లి- 90రూపాయలు సజ్జలు- 32రూపాయలు కందులు-44రూపాయలు ఎండు మిర్చి- 360రూపాయలు జొన్నలు- 38రూపాయలు ప్రత్తి- 2000రూపాయలు వేరుశనగ -560 రూపాయలు చెల్లించాలని ఆయన తెలియజేశారు.



# ముఖ్యమంత్రి ప్రశంసల వర్షం బాపట్ల అగ్రస్థానంలో

**కలెక్టర్ వెంకట మురళిని ప్రశంసించిన సీఎం పి4 అమలులో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో బాపట్ల జిల్లా44,920 బంగారు కుటుంబాలు దత్తత 3,528 మార్గదర్శులు72% అనుసంధానం ఇతర జిల్లాలకు స్ఫూర్తి ఎన్ఆర్ఐలు, కంపెనీల యజమానులు మార్గదర్శులుగా ముందుకుఆగస్టు 15నాటికి 15 లక్షల కుటుంబాల టార్గెట్ ప్రభుత్వ-ప్రైవేటు-ప్రజల భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన ఇప్పటికే 13 కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన కలెక్టర్ టీం నైపుణ్య శిక్షణ, కెరియర్ గైడెన్స్ సేవలతో మార్గదర్శకత్వం**




**బాపట్ల జూలై 4 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బాపట్ల జిల్లా పి4 అమలు విధానంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు కురిపించారు. అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ, రాష్ట్రంలోని 62,388 బంగారు కుటుంబాల్లో 44,920 కుటుంబాలను 3,528 మార్గదర్శకులు దత్తత తీసుకోవడం గర్వకారణమని చెప్పారు. ఈ 72 శాతం అనుసంధానం బాపట్లను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపిందన్నారు. ఎన్ఆర్ఐలు, కంపెనీల యజమానులను మార్గదర్శులుగా చేర్చడం బాపట్ల ప్రత్యేకతగా కొనియాడారు. మిగిలిన 17 వేల కుటుంబాలకూ దత్తత కార్యక్రమం త్వరితంగా పూర్తి చేయాలని సూచించారు. ఇతర జిల్లాలు బాపట్లను స్ఫూర్తిగా తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు 15 నాటికి మొత్తం 15 లక్షల కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ఇప్పటికే 13 కుటుంబాలకు జీవనోపాధి కల్పించామని, నైపుణ్య శిక్షణ, కెరియర్ మార్గదర్శకత వంటి సేవలు పండిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయినుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసామని చెప్పారు . ఈ సమావేశానికి సిపిఓ షాలేమ్ రాజు, డీఆర్‌డిఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా తదితరులు హాజరయ్యారు.

# తహసీల్దార్ కార్యాలయం లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించిన తహసీల్దార్ ఎస్ ఎం ఫాజిల్.





**పోదూరు, జులై 4,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను పోదూరు తహసీల్దారు కార్యాలయం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకమును కర్నూల్ డి. ఎస్. రాజు జడ్పీ హైస్కూల్ లో శుక్రవారం తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తనిఖీ నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యార్థిని విద్యార్థులతో భోజనం నాణ్యత ను గూర్చి ఆయన అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజనము చాలా రుచికరముగా ఉన్నదని సంతోషమును వ్యక్తపరుస్తూ సమాధానం ఇచ్చారు . మిడ్ డే మీల్స్ ఏజెన్సీని మధ్యాహ్నం భోజనము మెను ప్రకారము రుచిగా, శుచిగా తయారు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ రాంబాబు, వీఆర్వో కుమార్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో వంగవీటి మోహన రంగ జయంతి ఘనంగా.



**తాళ్లపూడి, జూలై 4, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామంలో కాపు ముద్దుబిడ్డ వంగవీటి మోహనరంగా జయంతి జయంతిని నామన పరమేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్డు శ్రీనివాస్, వంబోలు పోసి బాబు, గుండుబోగుల ప్రసాద్, గోలి మణికంఠ, పోతుల గాంధీ, పరమేశ్వరరావు యూత్ మరియు గ్రామంలోని కాపు సోదరులు పాల్గొన్నారు

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు.



**పోదూరు, జులై 4,ప్రజాజ్యోతిన్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).**పోదూరు మండలం పోదూరు గ్రామ పంచాయతీ బస్టాండ్ సెంటర్ నందు శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా సర్పంచ్ చెట్టిబత్తుల సువర్ణరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు మరియు పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుతురుపంచాయతీలోనాగేశ్వరరావు

**మణి కుమారి.వంజంగి కాంతమ్మ ఇంటింటి ప్రచారం**



**అనంతగిరి. జూలై 4. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.పాడేరు మండలం.గుతురు పంచాయతీలో అబ్జర్వర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలోదేశంపార్టీ మహిళానాయకురాలు మాజీ మంత్రి మణికుమారి. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వంజంగి కాంతమ్మ. తదితర నాయకులు శుక్రవారంనాడు ఇంటింటా కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వంఅమలుపరిచిన సంక్షేమ పథకాలు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం. పింఛన్ల పంపిణీ.ఉచిత గ్యాస్ పథకాలు అందుతున్నాయా లేదా అని నాయకులు ప్రజలను అడగగా బాగా అందుతున్నాయని సమాధానం ఇవ్వడంతో నాయకులుఆనందంవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు పాల్గొన్నట్లు నాగేశ్వరరావు ప్రజా జ్యోతి కి వివరించారు.

## ఉప ఎంపీపీ వండాన శ్రీదేవి మాతృమూర్తి కన్నుమూత



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండల వైఎస్ ఎంపీపీ వండాన శ్రీదేవి మాతృమూర్తి కొంచాడ సత్యవతి (70) శుక్రవారం నాడు స్వర్గస్తులైయ్యారు. అనారోగ్యం కారణంగా ఆమె అనంత లోకాలకు చేరుకున్నారు. ఈ విషయం తెలిసిన పలువురు ప్రజాప్రతినిధులు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉప ఎంపీపీ వండాన శ్రీదేవి మాతృమూర్తి కన్నుమూత

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండల వైఎస్ ఎంపీపీ వండాన శ్రీదేవి మాతృమూర్తి కొంచాడ సత్యవతి (70) శుక్రవారం నాడు స్వర్గస్తులైయ్యారు. అనారోగ్యం కారణంగా ఆమె అనంత లోకాలకు చేరుకున్నారు. ఈ విషయం తెలిసిన పలువురు ప్రజాప్రతినిధులు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

